ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 13-12-2025

సంపుటి : 22 సంచిక : 82

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు



## అల్లూరి జిల్లాలో ఘోర...

# బస్సు ప్రమాదం

- లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం
- చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

బస్సు ప్రమాదంపై కలెక్టర్ ఆరా

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

మృతుల సంఖ్య పెరిగే అవకాశం



ప్రమాదస్థలిని పరిశీలించిన మంత్రి - క్షతగాత్రులకు ఆస్పత్రిలో పరామర్శ

2

కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్

## కన్నుమూత

సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు



**ముంబై, (నినాదం):** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోం మంత్రిగా ఉన్నారు. 2వ పేజిలో..

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం

డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం

పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు

బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు




## విజన్‌తో ముందుకెళ్తున్నాం

# అద్భుతాలు సాధిస్తున్నాం



- అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి
- గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం

కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**విశాఖపట్టణం,(నినాదం):** ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశా ఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో మిగతా 2లో..

### డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్



పౌరసత్వానికి ముందే ఓటరుగా

## సోనియా దరఖాస్తు

కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?



**న్యూఢిల్లీ, (నినాదం):** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ 2వ పేజిలో..

## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య

2

సిట్ ముందు లొంగిపోయిన

## ప్రభాకర్ రావు

ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసంపై విచారణ



**హైదరాబాద్, (నినాదం):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే 2వ పేజిలో..

అంధుల మహిళా క్రికెటర్లకు

## పవన్ అభినందనలు

- ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత
- శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ



**అమరావతి (నినాదం):** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ. 2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. 2వ పేజిలో..

## దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ

మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం



**హైదరాబాద్, (నినాదం):** దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్ తగిలింది. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ దపెండెంట్ ఫామ్‌హౌస్‌లో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. ఈ క్రమంలో బర్త్ డే పార్టీని 2వ పేజిలో..

జర్మనీతో సుదీర్ఘకాలంగా

# స్నేహబంధం

- ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో కలిసి పనిచేద్దాం
- జర్మనీ పార్లమెంటు బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
- 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతం, మీ లక్ష్యాలపై స్పష్టంగా ఉన్నారు: జర్మనీ పార్లమెంట్ బృందం



2

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**అల్లూరిజిల్లా, (నినాదం):** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.

క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**బస్సు ప్రమాదంపై కలెక్టర్ ఆరా**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై ఎప్పటికప్పుడు అధికారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ దినేశ్ కుమార్ మాట్లాడారు.అన్నవరం నుంచి అరకు మీదుగా భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో ఇప్పటివరకు 10 మంది చనిపోయారని తెలిపారు. మొత్తం 22 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పుకొచ్చారు. బస్సు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరుగురు వరకు చిన్న గాయాలతో సురక్షితంగానే ఉన్నారని వివరించారు. అక్కడ ఉన్నటువంటి సబ్ కలెక్టర్‌తో పాటు యంత్రాంగం.. అప్రమత్తమై వెంటనే సహాయక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన బస్సు చిత్తూరుకు చెందిన ఏవీఎం ట్రాన్స్‌పోర్టుకి చెందినదిగా తెలుస్తోంది. బస్సు ఓనర్ ఏకే రామ్మూర్తి మురుకంబట్టు ప్రాంతానికి చెందిన వాసి. టూర్ ఏజెంట్ వజ్రం అనే వ్యక్తి ద్వారా ఏడు రోజుల పాటు టూరుకు బస్సును బుక్ చేసుకున్నారు. ఈనెల ఆరోతేదీన చిత్తూరు నుంచి ఈ బస్సు బయలుదేరింది.

**ప్రమాదస్థలిని పరిశీలించిన మంత్రి**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది మృతి చెందగా, పలువురికి గాయాలైన ఘటనలో క్షతగాత్రులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. చింతూరు-మారేడుమల్లి ఘాట్‌రోడ్డు ప్రమాద స్థలిని రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిల్లా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఇతర అధికారులు ఉన్నారు.

## విజన్‌తో ముందుకెళ్తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం

ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్గకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

- **పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**
- **పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**
- **నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్**
- **ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు**
- **రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక**
- **కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ:** చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ పక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన పక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ పక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు.

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించనుంది.

## దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు నిలిపివేశారు. జన్మదిన వేడుక జరుపుకోవడానికి పోలీసుల నుంచి దువ్వాడ మాధురి శ్రీనివాస్ ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడంతోనే భగ్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీలో అక్రమ మద్యాన్ని కూడా పోలీసులు పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బర్త్ డే పార్టీలో 10 స్కాచ్ బాటిళ్లు, ఐదు హుక్క బాటిళ్లను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దువ్వాడ మాధురి శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్ట్రీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనికి ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## జర్మనీతో సుదీర్ఘకాలంగా స్నేహబంధం

**హైదరాబాద్, (నినాదం):** జర్మనీ, భారతదేశం మధ్య సుదీర్ఘకాలంగా స్నేహబంధం కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ బంధం మరింత పటిష్టంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రజాభవన్ లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి జర్మనీ పార్లమెంటు బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు బృందాన్ని ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పని చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి తెలంగాణ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది, కలిసి పని చేద్దామని డిప్యూటీ సీఎం తెలిపారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపడానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, జర్మనీ ప్రసిద్ధి చెందిన మెటలర్జీ, కార్ల తయారీ రంగంలో జర్మనీతో కలిసి పని చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం జర్మనీ పార్లమెంట్ బృందానికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫీచర్ సిటీని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది దీంతోపాటు మూసి పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగం పైన ఆసక్తిగా ఉంది, హైదరాబాద్ ఐటీ రంగానికి హబ్ గా వెలుగొందుతుందని ఈ రంగాల్లో జర్మనీతో కలిసి పని చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భారత్ ఫీచర్ సిటీలో నిర్మిస్తున్న స్కిల్ యూనివర్సిటీ లో జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తద్వారా తెలంగాణ విద్యార్థులు జర్మనీ భాష నేర్చుకొని జర్మనీ దేశంలో పనిచేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ కి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయాల్లో చాలా దూర దృష్టితో సైబర్ ఆఫ్ %వఞశ్రీవఅఎవ% కేంద్రం ఏర్పాటు చేశామని ఈ రంగంలో లోతుగా అధ్యయనం చేస్తున్నామని జర్మనీ పార్లమెంట్ బృందానికి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. సీనియర్ పోలీసు అధికారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ సెల్ ఏర్పాటు చేశామని, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ప్రత్యేకంగా రెండు ఫ్లోర్లు సైబర్ సెక్యూరిటీ కోసం కేటాయించామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. జిల్లాల్లో కూడా సైబర్ సెక్యూరిటీ బృందాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆర్థిక నేరాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని, ఫైనాన్స్ రంగంలో సైబర్ ఫిషింగ్ ఎలా జరుగుతుంది, వాటిని అరికట్టేందుకు బెస్ట్ %ూ×% టూల్స్ వాడుతున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతంగా ఉందని జర్మనీ పార్లమెంటు బృందం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించింది. ప్రతి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలను ఈ విజన్ డాక్యుమెంట్ లో స్పష్టంగా పేర్కొనడం అభినందనీయమని, రాష్ట్ర ప్రగతి పట్ల మీ నిబద్ధత ఈ డాక్యుమెంట్ ద్వారా స్పష్టంగా తెలుస్తుందని జర్మనీ పార్లమెంట్ బృందం డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్ లేబర్ అంశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం కోరుకుంటున్నామని జర్మన్ పార్లమెంట్ బృందం వివరించింది. జర్మనీకి చెందిన పెట్టుబడిదారులు చాలామంది భారతదేశంలో పెట్టుబడులు పెట్టారని, తమ దేశానికి చెందిన %దీూాం% వంటి ప్రసిద్ధ కంపెనీలు ఇక్కడ పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నాయి, తమ దేశానికి చెందిన ఇంజనీర్లు భారత దేశంలో, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్నారని జర్మనీ పార్లమెంటు బృందం వివరించింది. భారతదేశానికి చెందిన 60 వేల మంది విద్యార్థులు జర్మనీలో వివిధ రకాల కోర్సులను అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, స్కిల్డ్ లేబర్ కు భారతదేశం, తెలంగాణ రాష్ట్రంలో కొదవలేదని అన్నారు.

జర్మనీ బృందంలో . జోసెఫ్ ఓస్టర్, జర్మన్ పార్లమెంట్ సభ్యుడు, క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ / క్రిస్టియన్ సోషల్

యూనియన్ నుండి ప్రతినిధి

- శ్రీ డేనియల్ కోల్ఫ్స్, జర్మన్ పార్లమెంట్ సభ్యుడు, క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ / క్రిస్టియన్ సోషల్ యూనియన్ నుండి ప్రతినిధి
- టిజెన్ అటాగ్లు, జర్మన్ పార్లమెంట్ సభ్యురాలు, క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ / క్రిస్టియన్ సోషల్ యూనియన్ నుండి ప్రతినిధి
- డాక్టర్ బెర్న్ బామన్, జర్మన్ పార్లమెంట్ సభ్యురాలు, జర్మనీకి ప్రత్యామ్నాయం నుండి ప్రతినిధి
- ప్రొఫెసర్ డాక్టర్ లార్స్ కాస్టెలుచి, జర్మన్ పార్లమెంట్ సభ్యురాలు, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి
- లామ్యా కద్దోర్, జర్మన్ పార్లమెంట్ సభ్యురాలు, అలయన్స్ 90 / ది గ్రీన్స్ నుండి ప్రతినిధి
- క్లారా బంగర్, జర్మన్ పార్లమెంట్ సభ్యురాలు, ఎడమ నుండి ప్రతినిధి
- డాక్టర్ క్రిస్టినా జీగెన్‌హార్న్, జర్మన్ బుండెస్టాగ్ యొక్క అంతర్గత వ్యవహారాలపై పార్లమెంటరీ కమిటీ సెక్రటేరియట్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ప్రణాళిక శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**న్యూఢిల్లీ:**ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది. భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

## ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలి



**పాలేరు, డిసెంబర్ 12 ( నినాదం):** పంచాయతీ ఎన్నికలలో ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు సూచించారు.నేలకొండపల్లి మండలంలోని మోటాపురంలో కూటమి అభ్యర్థి రామారావు విజయం కాంక్షిస్తూ శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు పూలు చల్లుతూ కుంకుమ దిద్ది హారతితో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామాభివృద్ధి పట్ల అంకిత భావంతో పని చేసే నాయకుడు ను ఎన్నుకోవాలని సూచించారు.మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మందుల లక్ష్మయ్య. శ్యామిలేటి శ్రీనివాసరావు,నామవరపు శివ. తాళ్లపల్లి వెంకన్న,శ్యామిలేటి కృష్ణ. రవికుమార్,రావెళ్ల కృష్ణారావు,భాగం మురళీ, ఇంటూరి ఆశోక్. గుగులోత్ వీరు,చావా రామయ్య. ఏలూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా... అవకాశం ఇవ్వండి

### అరెంపుల సర్పంచ్ అభ్యర్థి బండి సతీష్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** అరెంపుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని బండి సతీష్ అన్నారు గురువారం ఈఅరెంపుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా బండి సతీష్,వార్డు సభ్యు లతో కలిసి ప్రతీ ఇంటికి వెళ్లి ఓటు ను అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ,రైతు భరోసా, సన్నబియ్యం, రుణ మాఫీ, ఉచిత విద్యుత్ ఇంది రమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని అన్నారు సర్పంచ్ గా నాకు ఒక అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేస్తానని, అలాగే ఊళ్ళో వున్న సమస్యలు పరిష్కరిస్థానని హామీ ఇచ్చారు భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని కోరారు. గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తాని చెబుతూ ప్రజలను ఆకట్టుకుంటూ ఉత్సహంగా ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### మాజీ మంత్రి శ్రీ వనమా

### చుంచుపల్లి తండా, ధన్‌బాద్‌లో ఎన్నికల ప్రచారం



**కొత్తగూడెం, డిసెంబర్12(నినాదం):** గ్రామాల్లో బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని, బిఆర్ఎస్ తోనే పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సర్పంచ్ ఎలక్షన్లు ముగింపు ప్రచారంలో చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా మరియు ధన్బాద్ నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సుంచు పల్లి తండా సర్పంచ్ అభ్యర్థి రాజా మరియు వార్డు నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు. చుంచుపల్లి తండాలో ధన్‌బాద్ నందు పాదయాత్ర నిర్వహించి కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అదేవిధంగా ధన్‌బాద్ పంచాయతీ నందు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గుగులోతు జ్యోతి, వార్డు సభ్యులను, చుంచుపల్లి తండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ రాజా, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పంచాయతీల నందు టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని వనమా రాఘవేందర్ రావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# భూ వివాదాల పట్ల పోలీసులు అవగాహన కలిగి ఉండాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### భూ భారతి చట్టం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి తెలిపారు. హైదరా బాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వ హించిన శిక్షణ కార్యక్రమంలో భా గంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థు లకు భూ వివాదాలు, శాంతి భద్ర తల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగా హన సదస్సు నిర్వహించారు. కలె క్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటే షన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానా లు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరిం చారు. అవగాహన కార్యక్రమం అనంతరం ప్రశ్నలు %-% సమాధానా లు సెషన్ నిర్వహించగా శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షే త్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసు లు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్న లు అడగగా, కలెక్టర్ వాటికి సమా ధానాలు ఇస్తూ సమస్యలను ని వృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీ ఎస్ అధికారులకు కలెక్టర్ ముందు గా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అ ధికారులకు ఉండటం వల్ల శాంతి భద్రతల నిర్వహణలో చాలా ఉప యోగపడుతుందని కలెక్టర్ తెలిపా రు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబం ధించి జరుగుతాయని, అర్బన్ ప్రాం తాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవు తుందని అన్నారు. భూ వ్యవహా రాలకు సంబంధించి కనీస అవగా హన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చారిత్రకంగా తె లంగాణ ప్రాంతంలో అనేక పోరా టాలు భూమికి సంబంధించి జరి గాయని అన్నారు. ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగా యని, దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసు లను పోలీసులు ఎవరితో ఇంటా రాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలి పారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్య వస్థ ఉంటుందని, ప్రతి స్థాయిలో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభి స్తాయని అన్నారు. ఈ వీడియో సమావేశం లో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీ షా మెహ్రా, రాహూల్,అయేషా ఫా తిమా,తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 6 మండలాల పరిధిలోని 160 జీపీలు, 1379 వార్డులలో ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్

### 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఏకగ్రీవం



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్12 (నినాదం):** రెండవ విడత పంచాయతీ ఎన్ని కల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేల కొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచా యతీ ఎన్నికలు నిర్వహణకు నోటి ఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీ కరించామని అన్నారు.ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డు లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరి గిందని కలెక్టర్ తెలిపారు.మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొ త్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల నిర్వహణకు 20 23 బ్యాలెట్ బాక్సులు, 1831 పో లింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నా రు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నా యని, అక్కడ సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేప ట్టామన్నారు. రెండవ విడత పంచా యతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కొను న్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేశామని అన్నా రు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### ఖమ్మం డీపీఓ ఆశాలత



**పాలేరు, డిసెంబర్ 12 ( నినాదం):** జిల్లాలో రెండో విడతలో జరిగే స్థానిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లును పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరులో మెటీరియ్ పంపిణీ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.జిల్లాలో రెండో విడత జరిగే గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా. 29 గ్రామ పంచాయతీలలో ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు 72 మంది. 300 వార్డుల కు గాను. 24 వార్డులు ఏకగ్రీవం కాగా. 276 వార్డులకు 528 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు.నేలకొండపల్లి మండలం ను నాలుగు జోన్లు గా విభజించినట్లు తెలిపారు.ఆరు రూట్లు గా ఏర్పాటు చేశారని తెలిపారు. 600 మంది పోలింగ్ సిబ్బంది ని నియమించినట్లు తెలిపారు. కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో 10 కౌంటర్ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం కు 27 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ పాల్గొన్నారు.

## గొల్లపుడి నరసింహారావుకు ఘన నివాళి



**ఖమ్మం, డిసెంబర్ 12(నినాదం):** ఖమ్మం గోపాలపురం బిఆర్ఎస్ నాయకులు గొల్లపుడి రాంప్రసాద్ తండ్రి గొల్లపుడి నరసింహారావు శు క్రవారం అనారోగ్యంతో పరమపదించారు. వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరా కుల వలరాజు,నాయకులు గొల్లపూడి హరికృష్ణ,వంకుడోతు సురేష్, మోరంపూడి సాయి, అశోక్,మోహన్ తదితరులు నివాళులర్పించారు.

# విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణా ళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ వీడియో సమావేశం ద్వా రా నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.వరదలు వచ్చినప్పు డు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధిం చి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షిం చి పలు సూచనలు చేశారు. అనం తరం అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని వరద లు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించా ల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో భారీ వరదల సమయంలో నీటి విడు దల కోసం పైనున్న ప్రాంతాలు, దిగువ ప్రాంతాలతో సమన్వయం చేసు కుంటూ ఉండాలని అన్నారు. విప త్తుల సమయంలో వెంటనే ఎన్. డి.ఆర్.ఎఫ్., ఆర్మీ,ఎస్.డి.ఆర్.ఎఫ్. వంటి ఏజెన్సీలకు సమాచారం వెళ్లేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు నకుల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫార్మా రంగ బలోపేతానికి.. కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది

### లోక్‌సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్ 12(నినాదం):** దేశంలో ఫార్మా పీఎస్ యూ ( పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్) రంగం బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. దేశంలో ప్రస్తుతం ఉన్న ఫార్మా పీఎస్‌యూల సంఖ్యను, వాటి ఆధునీకరణకు ఎలాంటి ప్రణాళికలు ఆచరిస్తున్నారో వెల్లడించాలని కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. లిదేశంలో ఐదు ఫార్మా పీఎస్ యూలు.. దేశంలో ప్రముఖంగా ఐదు ఫార్మా పిఎస్ యులు ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐ డీ పీ ఎల్)రాజస్థాన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఆర్ డీ పీ ఎల్), హిందుస్తాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్(హెచ్ ఏ ఎల్), బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్(బీసీపీ ఎల్)కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్(కే ఏపీఎల్ ఉన్నట్లు తెలిపారు.

**ఫార్మా పీఎస్‌యూల ఆధునీకరణకు కొత్త పథకాలు లేవు..**

ఫార్మా పీఎస్‌యూలను ఆధునీకరించి పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక పునరుజ్జీవన లేదా ఆధునీకరణ పథకాలు ఏవీ ప్రభుత్వం అమలు చేయడం లేదుని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు.

**ఐడీపీఎల్‌కు నిధులు ఇలా..**

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్) ముగింపు ప్రక్రియ కోసం కేంద్రం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో భారీ నిధులు కేటాయించిందని వివరించారు. 2022-23లో 2.11 కోట్లు, 2023-24 356.44 కోట్లు, 2024-25 39కోట్లు,2025-26(11.12.2025 వరకు) 41.11 కోట్లు మొత్తంగా రూ.397.55 కోట్లు రచించినట్లు తెలిపారు వెచ్చించినట్లు తెలిపారు. కేటాయింపుతో పోలిస్తే 99.52 శాతం ఖర్చు పూర్తయిందని కేంద్రం వివరించారు.

## ప్రజా సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

### అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్‌వే

### పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల రంగారావు



**కొత్తగూడెం, డిసెంబర్12(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రివర్గ సభ్యుల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని, ఆ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కడుతున్నారని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్ లకు అభినందనలు తెలిపారు, అదేవిధంగా గెలిచిన సర్పంచ్ లు ప్రజాపాలనను ప్రజలకు ఇంకా చేరువచేస్తూ పార్టీ పటిష్ఠతకు తోడ్పడాలని, మిగిలి ఉన్న రెండు దశల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలవబోతున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునివలే పని చేయాలని కోరారు.

## సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వయోవృద్ధుల సంక్షేమం వారి పరిరక్షణ కోసం కాటారం సబ్ కలెక్టర్ ఆఫీసులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం పరిరక్షణ చట్టాన్ని అనుసరిస్తూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లీగల్ ఎయిడ్ క్లినిక్ ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి శ్రీనివాస చారి, స్పెషల్ పి. పి విష్ణువర్ధన్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివ కుమార్, న్యాయ వాదులు సంగేమ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

### తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక

### మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం

### జర్నలిస్టుల హక్కులు- సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు



**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 12 (నినాదం):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడ రేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నాన బాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవ స్థాపకులు మరియు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా, వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయ డం అవివేకమని వారు స్పష్టం చేశారు.జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచా రం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠి నంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల కాలపరిమితి ముగి సినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ, జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్న లిస్టుల పరిరక్షణ- హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్య క్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నాయ కులు వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, అమరబోయిన ఉపేందర్, కందరబోయిన కృష్ణ, కాసోజు శ్రీధ ర్, షకీల్, నజీర్, స్వర్ణ, అఖిల్, ప్రణ య్, హేమంత్, కాశీ, శశి, శివకు మార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని..

# గ్రామ అభివృద్ధిని సాధించండి

### ప్రచారంలో పాల్గొన్న కోరం కనకయ్య, రాం రెడ్డి గోపాల్ రెడ్డి, మల్లి బాబు యాదవ్



**ఖమ్మం, డిసెంబర్ 12(నినాదం):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని, ప్రచారంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండో దశ పోలింగ్ కు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచార పర్వం ముగియనుండడంతో నాయకులు చివరిగా ఆయా ప్రాంతాలలో సుడిగాలి పర్యటన జరిపి ప్రచారం నిర్వహించారు. కామేపల్లి మండలంలో పండితాపురం నెమలిపురి మరియు మండలంలోని ఇతర గ్రామాలలో నాయకులు పర్యటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని, అధికార పార్టీ అయి ఉంటే నిధులు ఆ గ్రామాలకు మామూలుగా వచ్చే నిధులు కంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వాటి ద్వారా పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సాగునీరు లాంటి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ధరావత్ అనురాధ, మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు, షేక్ రబ్బానీ పాషా కొమ్మినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, ఇమ్మడి రామనాథం మేకల మల్లికార్జునరావు, దొడ్ల వేణు ఉప్పుగండ్ల వీరభద్రం, దండగల దేవేంద్ర జక్కంపూడి వెంకటేశ్వర్లు, బోడ శ్రీను బోడ శంకర్, మేకల లక్ష్మీనారాయణ, ధరావత్ లాలు దొడ్డ పరమేష్, భూక్య అరుణ, మొగిలి శ్రీను బండి ఉపేందర్, బానోతు రామచంద్రు చల్ల మల్లయ్య, గుగులోతు బావ్ సింగ్, చల్ల స్వాతి, దిండిగల శబరి నాథ్, తీరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, జన్నారపు లింగయ్య, బానోతు స్వర్ణకుమారి, మరియు తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విజన్‌తో ముందుకెళ్తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం

**అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి**

**గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం**

**కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**







**విశాఖపట్టణం, డిసెంబర్12(నినాదం):** ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# బస్సు ప్రమాదంపై కలెక్టర్ ఆరా

**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



**అల్లూరిజిల్లా, డిసెంబర్12(నినాదం):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై ఎప్పటికప్పుడు అధికారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ దినేశ్ కుమార్ మాట్లాడారు. అన్నవరం నుంచి అరకు మీదుగా భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో ఇప్పటివరకు 10 మంది చనిపోయారని తెలిపారు. మొత్తం 22 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పుకొచ్చారు. బస్సు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరుగురు వరకు చిన్న గాయాలతో సురక్షితంగానే ఉన్నారని వివరించారు. అక్కడ ఉన్నటువంటి సబ్ కలెక్టర్‌తో పాటు యంత్రాంగం.. అప్రమత్తమై వెంటనే సహాయక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన బస్సు చిత్తూరుకు చెందిన ఏవీఎం ట్రాన్స్‌పోర్టుకి చెందినదిగా తెలుస్తోంది. బస్సు ఓనర్ ఏకే రామ్మూర్తి మురుకంబట్టు ప్రాంతానికి చెందిన వాసి. టూర్ ఏజెంట్ వజ్రం అనే వ్యక్తి ద్వారా ఏడు రోజుల పాటు టూరుకు బస్సును బుక్ చేసకున్నారు. ఈనెల ఆరోతేదీన చిత్తూరు నుంచి ఈ బస్సు బయలుదేరింది.

## ప్రమాదస్థలిని పరిశీలించిన మంత్రి

**క్షతగాత్రులకు ఆస్పత్రిలో పరామర్శ**

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల పరిహారం**



**అల్లూరిజిల్లా, డిసెంబర్12 (నినాదం):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది మృతి చెందగా, పలువురికి గాయాలైన ఘటనలో క్షతగాత్రులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. చింతూరు-మారేడుమల్లి ఘాట్‌రోడ్డు ప్రమాద స్థలిని రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిల్లా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఇతర అధికారులు ఉన్నారు.

## చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేయండి

**సిఎం చంద్రబాబుకు దేవినేని వినతి**



**అమరావతి, డిసెంబర్12(నినాదం):** చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని శుక్రవారం దేవినేని ఉమా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఆవశ్యకత గురించి సీఎంకు వివరించారు. గోదావరి జలాలు ఈ ప్రాంతానికి వస్తే రైతులు ఇక్కట్లు తీరి సిరుల పంటలు పండుతాయని చెప్పుకొచ్చారు. ఉమ్మడి కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లోని 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. 35 మండలాల్లోని 25 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిస్తోందని వెల్లడించారు. బృహత్తర పథకానికి గత తెలుగుదేశం హయాంలో శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు జరిగాయని వివరించారు. ఇప్పటికే ఈ పథకానికి రూ. 4,170 కోట్లు వ్యయం చేశారని తెలిపారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థ, అవినీతి పాలనలో ఆగిపోయిన ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను అధిగమించి పూర్తి చేస్తామని దేవినేని ఉమా పేర్కొన్నారు.

# డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి





**కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్**

**విశాఖపట్టణం, డిసెంబర్12(నినాదం):** ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు.

టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు





**ఒక్కొక్కరికి 5లక్షల చొప్పన చెక్కుల అందజేత**

**శిక్షకులకు 2లక్షల చొప్పన చెక్కులు పంపిణీ**

**అమరావతి, డిసెంబర్12(నినాదం):** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు**



**అల్లూరిజిల్లా, డిసెంబర్12(నినాదం):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్‌గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కేసులను ఎదుర్కోలేని పిరికిపంద చంద్రబాబు

**వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి**




**తాడేపల్లి, డిసెంబర్12(నినాదం):** కేసులను ఎదుర్కోలేని పిరికిపంద చంద్రబాబు అంటూ వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి మండిపడ్డారు. అధికారులను బెదిరించి తన మీద కేసులను క్లోజ్ చేయించుకుంటున్నారంటూ దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసులు క్లోజ్‌పై తాము న్యాయ పోరాటం చేస్తామన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తన మీద ఉన్న కేసులను క్లోజ్ చేసుకోవటం సరికాదని గౌతమ్‌రెడ్డి అన్నారు. "చంద్రబాబు వ్యవహారం దొంగే.. దొంగా దొంగా అన్నట్టుగా ఉంది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌ను కూడా ఉల్లంఘించారు. ఫైబర్ నెట్ కేసును ఇప్పుడు క్లోజ్ చేయించుకున్నారు. సీఐడీ చంద్రబాబు మోచేతి నీళ్లు తాగుతోంది. అవినీతి చేసినట్టు ఆధారాలు ఉన్నా సీఐడీ ఎందుకు కేసును వదిలేసింది?. జగన్ హయాంలో పూర్తయిన కేసులను కూడా రీఓపెన్ చేశారు. చంద్రబాబే స్వయంగా సంతకాలు చేసి దొరికిన కేసులను మాత్రం క్లోజ్ చేశారు" అంటూ గౌతమ్‌రెడ్డి నిలదీశారు. "ఫైబర్ నెట్‌లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారు. వేమూరి హరిప్రసాద్ కోసం చంద్రబాబు నిబంధనలను తుంగలో తొక్కారు. వందల కోట్లు కైంకర్యం చేయటానికి చంద్రబాబు నాటకాలు ఆడారు. చంద్రబాబు నేరాల మీద నేరాలు చేశారు. ఆర్థిక అరాచకం చేసిన చంద్రబాబు తన మీద ఉన్న కేసులను ఎలా క్లోజ్ చేస్తారు?. దీనిపై మేము ప్రొటెక్షన్ పిటిషన్‌ని హైకోర్టులో వేస్తాం. బ్లాక్ లిస్టులో ఉన్న మనిషిని పిలిచి అందలం ఎక్కించారా లేదా?" అంటూ గౌతమ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈవీఎంల విషయంలో వేమూరి హరిప్రసాద్‌కు కోర్టు శిక్ష వేసింది. అలాంటి వ్యక్తిని ఫైబర్ నెట్‌లోకి ఎలా తెచ్చారు?. 105 రకాల నాసిరకం వస్తువులు కొని అవినీతికి పాల్పడ్డారా? లేదా?. వేమూరి హరిప్రసాద్‌ని డైరెక్టర్‌గా తీసుకోవాలని సీఎంవో నుండి లెటర్ ఇవ్వలేదా?. రూ.114 కోట్ల విలువైన అవకతవకలు ఫైబర్ నెట్‌లో జరిగాయా? లేదా?. ఇలాంటి విషయాలపై విచారణ జరుగుతుండగా కేసును ఎందుకు క్లోజ్ చేశారు?. కేసులను ఎదుర్కోవడం చేతకాని పిరికిపంద చంద్రబాబు. ఈ కేసులను క్లోజ్ చేయటానికి హైకోర్టు, సుప్రీంకోర్టు అంగీకరించవు. దీనిపై మరింతగా న్యాయ పోరాటం చేస్తాం" అని గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.

# అధికారంలో ఉండి క్యాంపు పాలిటిక్స్.. టీడీపీ నైతికంగా ఓడినట్టే

**నెల్లూరు, డిసెంబర్12(నినాదం):** నెల్లూరులో పోలీసులు నిఘా, భద్రతను పక్కన పెట్టి కార్పొరేటర్లకు డెలివరీ బాయ్ పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్. పోలీసులను అడ్డుపెట్టుకుని టీడీపీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలన తారాస్థాయికి చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'నెల్లూరు నగరంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. టీడీపీ నైతికంగా ఓడిపోయింది. పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. గంజాయి బ్యాచ్, రౌడీయిజం పెరిగిపోయింది. నెల్లూరు సిటీ ఐదో డివిజన్ కార్పొరేటర్ రవిచంద్రను కిడ్నాప్ చేశారు. మా కార్పొరేటర్లను తీసుకుంటే మాకు నష్టమేమీ లేదు. మంత్రి నారాయణ దిగజారి రాజకీయాలు చేస్తున్నారు. నెల్లూరులో దళారి వ్యవస్థ నడుస్తోంది. మా పార్టీకి సంబంధం లేని మేయర్‌పై అవిశ్వాసం పెట్టి వైఎస్సార్‌సీపీపై ట్రోల్స్ చేయడం విడ్డూరం ఉంది. కార్పొరేషన్ విషయంలో ఒకసారి వాస్తవాలు మాట్లాడాల్సిన అవసరం ఉంది. కార్పొరేషన్‌లో ఉన్న 54 మంది కార్పొరేటర్స్ వైఎస్సార్‌సీపీ బీఫాంతో గెలిచిన వారే. నయానో, భయానో వారిని ప్రలోభ పెట్టి టీడీపీలోకి లాక్కున్నారు. ప్రస్తుతం మాకు వున్న కార్పొరేటర్స్ పదకొండు మంది ఉన్నారు. నిన్న ఐదుగురు జగనన్న హయాంలో మా పార్టీలో చేరారు. అలా చేరిన కార్పొరేటర్ ఒక్కరిని అరెస్ట్ పేరుతో డ్రామా క్రియేట్ చేశారు. నెల్లూరులో పోలీసులు నిఘా, భద్రతను పక్కన పెట్టి కార్పొరేటర్లకు డెలివరీ బాయ్ పనులు చేస్తున్నారు. మాకు సంఖ్య బలం లేదు, మేయర్ మా పార్టీ కాదు. ఐదు మంది మా వైపు వచ్చేసరికి భయపడ్డారన్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**



**అల్లూరిజిల్లా, డిసెంబర్12(నినాదం):** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు. భద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బస్సు ప్రమాదంపై మాధవ్ దిగ్భ్రాంతి



**అమరావతి, డిసెంబర్12(నినాదం):** అల్లూరి జిల్లాలో బస్సు ప్రమాదంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడం పట్ల మాధవ్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని తెలిపారు. బాధితులకు సాయం అందించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# కులమింటి కోడళ్ళు..! పొలిటికల్ యారళ్ళు..!



**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం): పుట్టింటి బంధాలు తెంచుకుని.. కట్టుకున్నోడితో కలిసి బతికే క్రమంలో. తల్లి తనం ఎదురొచ్చింది. చదువుకున్న రోజుల్లో కలలుగన్న ఆశయాలు. అటకెక్కాయి. సంకనెక్కిన బంధాలను సరిదిద్దుకొనే లోపు కాలం గిరిన తిరిగి 40 ఏళ్లకు దగ్గర చేసి కూర్చోబెట్టింది. సేదతీరే సమయానికి కాలం మరో ముళ్ళ దారి సిద్ధం చేసింది. ముడుముల్లే సినోడి ముచ్చట నో.. సొంత ఆశయమో రాజకీయ రొంపిలోకి దిగిపోయారు. భర్త భుజమే తొలిమెట్టుగా చేసుకుని ప్రజాక్షేత్రంలోకి ఒక్కొక్క మెట్టు ఎక్కేక్రమంలో ఎదురవుతున్న సవాళ్ల. తొక్కి పట్టి ప్రజా సమస్యలపై కొట్లాడుతున్న జగిత్యాల మహిళా పొలిటికల్ లీడర్ల జర్నీ పై**
**నినాదం ప్రత్యేక కథనం...**



చదువుకునే రోజుల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆశయంతో డాక్టర్ అయ్యాను. పరిస్థితులు సహకరించిన సమాజానికి కట్టుబడి కన్నోళ్ల మాటకు విలువ నిచ్చి పెళ్లి చేసుకొని మెట్టిని ఇంటికి వచ్చాను. తల్లిగా భార్యగా కోడలుగా బాధ్యతలు నిర్వహణ క్రమంలో అనూహ్యంగా రాజకీయాల్లోకి దిగాల్సి వచ్చింది. కండువా కప్పుకునే టప్పుడు అంతా సంతోషంగానే అనిపించిన పోను పోను భ్రష్టు పట్టిన రాజకీయాల్లో మహిళలు మనగలడం కష్టమేనని తెలిసిపోయింది. అడుగు ముందుకు వేసాము కాబట్టి వెనుకకు తీసుకునే ఆలోచన లేకుండా ముందుకు సాగడం కోసం అనేక ఒడిదొడకులను ఎదుర్కొని బిజెపి నుంచి జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రజా ఆదరణను కూడగట్టాను. మహిళలు రాజకీయంగా ఎదగాలంటే ఆత్మస్థైర్యం కట్టుకున్నోడి సపోర్ట్ పెద్ద ఎత్తున ఉంటేనే సాధ్యమవుతుంది. రాజకీయాల్లోకి వచ్చే మహిళలకు నేను చెప్పేది ఒకటే.. ఆత్మస్థైర్యం ఆర్థిక వెసల బాటు ఉన్నప్పుడే రాజకీయాల వైపు ముగ్గు చూపుతే సక్సెస్ అవుతారు.

**భోగ శ్రావణి.. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి – మాజీ మున్సిపల్ చైర్ పర్సన్...**



గత ఆరేళ్ల క్రితం మున్సిపల్ కౌన్సిలర్గా ఎన్నికై వార్డు ప్రజలకు పరిమితమై సేవలందించాను. నాకు ఇద్దరు కుమారులు ఉన్నత చదువులకై హైదరాబాద్ ఉండగా ఈ సమయంలో కౌన్సిలర్ నుంచి మున్సిపల్ చైర్ పర్సన్గా అవకాశం లభించడంతో తొమ్మిది నెలలు పట్టణ ప్రజలకు సేవలందించాను. మొదటినుండి నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ అధిష్టానం అనుగుణంగా నడుచుకుంటున్నాం. టిపిసిసి అబ్జర్వర్గా నా బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించానని అనుకుంటున్నా. ప్రస్తుత రాజకీయాలు అత్యంత ఖరీదైపోయాయి. గుర్తింపు కోసం పోరాడిన.. ప్రజా సమస్యలను పట్టించుకున్న జేబులోంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి. సోషల్ వెక్కిరింపులు.. చౌరస్తా గాసిప్స చిల్లర చిచోర ప్రచారం సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తున్న మీడియా వీటన్నింటిని తట్టుకొని నిలబడాలంటే ఆత్మస్థైర్యంతో పాటు ఆర్థిక వెసలు బాటు కలిగి ఉండాల్సిన పరిస్థితి.

**అడువాల జ్యోతి. టిపిసిసి అబ్జర్వర్. – మాజీ మున్సిపల్ చైర్ పర్సన్**



పుస్తకాలు పట్టుకొని కాలేజీకి పోయే రోజుల్లో ఏవో ఆశయాలు ఉండేవి. ప్రభుత్వ రంగంలో గెజిటెడ్ హొదా కలిగిన ఉద్యోగం చేయాలని ఉండేది. అనుకోకుండా తల్లిదండ్రులు మాటను గౌరవించి పరిస్థితుల అనుగుణంగా పెళ్లి చేసుకోవడంతో ఆశయాలు అటుకెక్కిపోయాయి. 2011లో పీజీ పూర్తి చేశాను. భర్త రఘు వెన్నంటి ఉండి ముందుకు నడిపించడంతో జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్గా మూడు. టర్ములు ప్రజలకు సేవలు అందిస్తూ వచ్చాను. ప్రస్తుత రాజకీయాల్లో చాలా ఖరీదు అయిపోయాయి. మధ్యతరగతి మహిళలు రాజకీయంగా ఎదగాలంటే ఆశామాషి వ్యవహారం కాదు. 20 సంవత్సరాల నుంచి కౌన్సిలర్గ ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అనేక సమస్యలపై పోరాటం చాలా సంతృప్తినిచ్చింది.

**అనుమళ్ల జయశ్రీ ఏంకామ్ ఎల్.ఎల్.బి – మాజీ కౌన్సిలర్...**

## ఇన్‌స్టంట్ కాజూ పనీర్ బుర్జీ

**కావలసిన పదార్థాలు....**
పాలు: అర లీటర్, జీడిపప్పు: అర కప్పు
నిమ్మకాయ: అర ముక్క, ఉల్లిగడ్డలు: రెండు
కొత్తిమీర తరుగు: అర కప్పు, పుదీనా: గుప్పెడు ఆకులు, టమాటాలు: రెండు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, శనగపిండి: ఒక టేబుల్ స్పూన్
జీలకర్ర: ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి ముద్ద: అర టీ స్పూను, ఉప్పు: తగినంత

**తయారు చేసేవిధానం:** ముందుగా పాలను కాగబెట్టుకుని అందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి. దాంతో పాలు విరిగిపోతాయి. అందులోని నీళ్లను పూర్తిగా పిండేసి.. పనీర్‌ను పక్కన పెట్టు కోవాలి. ఉల్లిగడ్డలు, టమాటాలు, పుదీనా, కొత్తి మీరను సన్నగా తరుక్కోవాలి. పొయ్యి మీద బాణ లి పెట్టి, అందులో నూనె వేసి.. జీడిపప్పును వేయించుకొని పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో జీలకర్ర వేసి, వేగాక ఉల్లిగడ్డలు కూడా వేసి ఎర్రగా వేయించుకోవాలి. తర్వాత అల్లం వెల్లుల్లి ముద్దను కలపాలి. తరిగిన టమాటాలు వేసి, కాస్త మగ్గనివ్వాలి. అందులో పనీర్ విరుగును కూడా కలపాలి. సరిపడా ఉప్పు వేసి, కాసేపు మూతపెట్టి ఉంచాలి. ఒక కప్పులో శనగపిండి తీసుకుని, అందులో కొద్దిగా నీళ్లు పోసి జారుగా కలు పుకోవాలి. శనగపిండి మిశ్రమాన్ని బాణట్లోని కూరలో చుట్టూ తిప్పుతూ ఒంపుకోవాలి.

కాస్త ఉడి కాక ఆ మిశ్రమం దగ్గరగా అవుతుంది. అప్పుడు కొత్తిమీర, పుదీనా కూడా వేసి.. ఒక నిమిషం తర్వాత స్టవ్ ఆపేస్తే.. ఇన్‌స్టంట్ కాజూ పనీర్ బుర్జీ సిద్ధమైనట్టే!

## యాంటీ బయాటిక్స్ వాడుతున్నారా..



ఇండియాలో యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడుతుంటారు. చాలా రకాల ఆరోగ్య సమస్యలకి ఈ ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అయితే, వీటిని వాడడం మంచిదేనా.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ పూర్తి వివరాలు తెలుసుకోండి.

సాధారణంగా మనకి జలుబు, ఇతర సమస్యలు వచ్చినప్పుడు చాలా మంది యాంటీ బయాటిక్స్ వాడతారు. ఇవి కొన్నిసార్లు డాక్టర్స్ సజెస్ట్ చేస్తే మరి కొన్నిసార్లు నేరుగా తీసుకుంటారు. అంతకు ముందు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్, తెలిసిన వారు చెప్పడం వల్ల యాంటీ బయాటిక్స్ ఎక్కువగా తీసుకుంటారు. కానీ, మీలో ఎంత మందికి తెలుసు.. దీని వల్ల ప్రాణాలకే ప్రమాదమని.. అవును కొన్ని పరిశోధనలు, పరిశోధకులు దీని గురించి చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం. యాంటీ బయాటిక్స్ ఎక్కువ వాడడం మంచిది కాదని చెబుతోంది. వీటిని ఎక్కువగా వాడడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని సూచిస్తోంది. కానీ, మనలో చాలా మంది ఇప్పటికే వీటిని విరివిగా వాడుతున్నారు. ఏదైనా సమస్య వచ్చిందంటే చాలు మెడికల్ షాప్‌కి వెళ్ళి యాంటీ బయాటిక్స్ తెచ్చేసుకుంటున్నారు. అయితే, వీటి వల్ల సమస్య తగ్గుతుంది. కానీ, అది కొన్ని సందర్భాల్లో మరికొన్ని సందర్భాల్లో అక్కడే ప్రమాదకరమైన సమస్యగా మారుతుందని చెబుతున్నాయి అధ్యయనాలు.ఈ జాగ్రత్తలు అవసరం.. యాంటీ బయాటిక్స్ విషయంలో కొన్ని జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలని డాక్టర్ నేహా గుప్తా చెబుతున్నారు. యాంటీ బయాటిక్స్ తీసుకున్నప్పుడు స్పైసీ ఫుడ్ తీసుకోవద్దు. దీని వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కొన్ని మెడిసిన్స్‌ని పరగడపున మాత్రమే తీసుకో వాలి. దీంతో మెడిసిన్‌ని బాగా అబ్జార్బ్ చేసుకుంటాయి. మరికొన్నింటిని ఆహారం తర్వాతే తీసుకోవాలి. అదే విధంగా, యాంటీ బయాటిక్స్ తీసుకున్నప్పుడు వేరే మందుల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే మనం వాడే కొన్ని మెడిసిన్స్‌కి, ఈ మెడిసిన్స్‌కి పడకపోవచ్చు. సరైన మోతాదులో, సరైన టైమ్‌లో వీటిని తీసుకో వడం చాలా ముఖ్యం. యాంటీ బయాటిక్స్ తీసుకునేటప్పుడు ఏ చిన్నతప్పు చేసిన అవి క్యాన్సర్స్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల ముప్పుని కలిగి స్తుంది.

**డాక్టర్స్ ఏమంటున్నారంటే..** బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్‌కి వ్యతిరేకంగా పనిచేసే మందులే యాంటీ బయాటిక్స్. వీటిని వేసుకో వడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. అయితే, వీటిని ఎప్పుడు తీసుకోవాలంటే, మనకి వచ్చిన సమస్య గురించి డాక్టర్స్‌ని కలిసి, వారు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ద్వారనే తీసుకోవాలని డాక్టర్ చెబుతున్నారు.

**వైరల్ ఇన్ఫెక్షన్స్ ఉంటే..**
ఓ వ్యక్తికి జ్వరం, దగ్గు, జలుబు, ముక్కు కారటం, శరీరంలో నొప్పి ఉంటే అది వైరల్ ఇన్ఫెక్షన్. ఇది 2 రోజులు ఎక్కువగా ఉండి తర్వాత తగ్గిపోతుంది. దగ్గు, అతిసారం వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్‌ని సూచిస్తాయి. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్స్ ఉంటే.. సడెన్‌గా గొంతు నొప్పి, జ్వరం, తలనొప్పి, కఫంతో కూడిన దగ్గు బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్స్‌ని సూచిస్తాయి. ఇవి 3, 4 రోజుల తర్వాత కూడా పెరుగుతాయి. వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత, ఈ సమస్య వస్తుంది. కాబట్టి వచ్చిన సమస్య ఏదని గుర్తించడం చాలా ముఖ్యం. వైరల్ వల్ల వచ్చిందా, బ్యాక్టీరియా వల్ల వచ్చిందా అనేది ముందుగా తెలుసుకోవాలి. మెడికల్ టెస్టులు మాత్రమే వీటిని సరిగ్గా నిర్ధారిస్తాయి.

**ఎంత తీసుకోవాలి..**
అదే విధంగా యాంటీ బయాటిక్స్ తీసుకునే డోసేజ్ గురించి కూడా తెలిసి ఉండాలని డాక్టర్ నేహా గుప్తా చెబుతున్నారు. వీటిని ఎలా పడితే అలా తీసుకుంటే కాలేయానికి మంచిది కాదు. అలానే చేస్తే అవి పనిచేయకపోవడం, దద్దుర్లు, నరాల సమస్యలకి కారణమవుతాయి. విరేచనాలు కూడా అవుతాయి. కాబట్టి వీటి విషయంలో జాగ్రత్త అవసరం. ఎప్పుడు తీసుకోవాలి.. అదే విధంగా యాంటీ బయాటిక్స్ ఏ టైమ్‌లో తీసుకుంటున్నామనే విషయం కూడా గుర్తుపెట్టుకోవాలని చెబుతున్నారు డాక్టర్. మనం ఏ ప్రదేశంలో ఉంటున్నాం. వచ్చిన ఇన్ఫెక్షన్‌ని బట్టి వీటిని తీసుకోవాలి. వీటిని సరిగ్గా తీసుకోకపోతే బ్యాక్టీరియా అనేది రక్తంతో పాటు ఇతర అవయవాలకు కూడా వ్యాపించి పనితీరుని దెబ్బతీస్తాయి. అదే విధంగా, కిడ్నీ, ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపుతాయి.



# మార్కెట్

## రూపాయికి ఊచకోత.. ఫారెక్స్ మార్కెట్‌లో ఆగని నష్టాలు

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ దారుణంగా పడిపోతున్నది. ఇప్పటికే ఆల్‌టైమ్ కనిష్ఠాల వద్ద కదలాడుతున్న దేశీయ కరెన్సీ.. గురువారం మరింత దిగజారి మునుపెన్నడూలేని స్థాయికి క్షీణించింది. 38 పైసలు నష్టపోయి ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద 90 మార్కుకు ఎగువన 90.32 దగ్గర నిలిచింది. దీంతో ఈ నెల 3న నమోదైన 90.15 ఆల్‌టైమ్‌లో రికార్డు కనుమరుగైపోయింది. ఇక ఒకానొక దశలోనైతే దిగుమతిదారుల నుంచి డాలర్లకు విపరీతమైన డిమాండ్ రావడంతో రూపీ వాల్యూ ఏకంగా 90.48 స్థాయికి దిగజారింది. తిరిగి కోలుకోవడంతో ఫారెక్స్ ట్రేడర్లు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇంట్రా-డేలో ఇదే రికార్డు కనిష్ఠం. ఈ నెల 4న 90.43 స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే.

**ఆర్థికానికి దెబ్బ...**
రూపాయి పతనం.. దేశ ఆర్థిక వ్యవస్థనే కుదేలు చేస్తుంది. అన్ని విదేశీ దిగుమతులు భారమైపోతాయి. దీనివల్ల అటు ద్రవ్యోల్బణం విజృంభించడమేగాక, ఇటు దేశంలోని డాలర్ నిల్వలూ కరిగిపోతాయి. విదేశీ వాణిజ్యం మొత్తం ప్రపంచ కరెన్సీగా ఉన్న అమె రికా డాలర్లలోనే జరుగుతుంది మరి. అందుకే దిగుమతిదారుల నుంచి డాలర్లకు అంత డిమాండ్. వాస్తవానికి రూపాయి నష్టాల దృష్ట్యా ఆయా దేశాలతో స్థానిక కరెన్సీల్లో వ్యాపారానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పావులు కదుపుతున్నది.

**మరిన్ని కనుగొనండి..**
కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండటం లేదు. ఇక ప్రస్తుతం దేశీయ ఇంధన అవసరాలు 85 శాతానికిపైగా విదేశాల నుంచి చేసుకుంటున్న ముడి చమురు దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఈ క్రమంలో రూపాయి బలహీనత క్రూడాయిల్‌ను ఖరీదెక్కిస్తుంది. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇప్పుడు క్రూడ్ ధరలు గతంతో పోల్చితే తక్కువగానే ఉన్నాయి. కానీ కేవలం రూపీ నష్టం కారణంగా అధికంగా చెల్లించాల్సి వస్తున్నది. ఒక్క క్రూడాయిల్ విషయంలోనే కాదు.. దిగుమతయ్యే మిగతా అన్ని వస్తూత్పత్తులదీ ఇదే దుస్థితి. పరిస్థితులు ఇలాగే ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావమే పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**వంటింట్లో ధరల బాంబు..**
రూపాయి సెగ సగటు భారతీయునికి గట్టిగానే తగులుతున్నది. ముఖ్యంగా వంటింటి బడ్జెట్ తారుమారవుతున్నది. పప్పులు, ఉప్పులు, నూనె, సబ్బులు ఇలా అన్నింటి ధరలకు రెక్కలు తొడుగుతున్నాయి. ఇక ఆర్బీఐ మళ్లీ కఠిన ద్రవ్య వైఖరిని అవలంబిస్తే వడ్డీరేట్లు పెరుగడం ఖాయం. ఇదే జరిగితే రుణ లభ్యత కఠినమై ఆయా రంగాల్లో సమస్యలు తప్పవని చెప్తున్నారు. మొత్తానికి రూపాయి బలపడకపోతే ముమ్ముందు భారత్‌కు తిప్పలేనని చెప్పకతప్పదు.

# మెరిసిన మెటల్ షేర్లు..

## రెండోరోజు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మెటల్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ మధ్య చర్చల తర్వాత భారత్-యూఎస్ వాణిజ్య చర్చలపై సెంటిమెంట్ బలపడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే 85,051.03 సెన్సెక్స్ పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 84,956.74 పాయింట్ల కనిష్టానికి తాకిన సెన్సెక్స్.. 85,320.82 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 449.52 పాయింట్లు లాభపడి.. 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది. టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. టాటా స్టీల్, రేమాండ్స్ లైఫ్, జుబిలియంట్ ఫూడ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, పీఐ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, పవర్ గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్ అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.18 శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.94 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.63 శాతం పెరిగింది. ఆ తర్వాత



రియాల్టీ 1.53 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.46 శాతం, ఆయిల్, గ్యాస్ 1.11 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారత్‌లో వెండి ఫ్యూచర్స్ చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ.2లక్షల మార్క్‌ను దాటింది. ఈ ఏడాది వెండి దాదాపు 130శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా బలమైన డిమాండ్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు తదితర కారణాలతో వెండి ధర విపరీతంగా పెరిగింది.

## బిలియన్ డాలర్లు పెరిగిన భారత ఫారెక్స్ నిల్వలు..!

### రిజర్వ్ బ్యాంక్ డేటా..!



ఈ నెల 5తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు 1.033 బిలియన్లు పెరిగి 687.26 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత వారంలో మొత్తం నిల్వలు 1.877 బిలియన్లు తగ్గి 686.227 బిలియన్లకు తగ్గిన విషయం తెలిసిందే. తాజా డేటా ప్రకారం.. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 151 మిలియన్ డాలర్లు తగ్గి 556.88 బిలియన్లకు చేరుకున్నాయి. డాలర్‌తో పోలిస్తే యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీలలో కూడా విదేశీ కరెన్సీ ఆస్తులు హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. ఈ వారంలో బంగారం నిల్వల విలువ 1.188 బిలియన్లు పెరిగి 106.984 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 93 మిలియన్ డాలర్లు పెరిగి 18.721 బిలియన్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. ఇంటర్నేషనల్ మానిటరి ఫండ్ లో భారత్ రిజర్వ్ స్థానం 9.7 మిలియన్లు తగ్గి 4.675 బిలియన్లకు చేరుకున్నట్లు చెప్పుకొచ్చింది.

## మెరిసిన మెటల్, ఆటో షేర్లు.. సెన్సెక్స్ 427, నిఫ్టీ 141 పాయింట్లు వృద్ధి

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా 3 రోజుల పాటు నష్టాలకే పరిమితమైన సూచీలు.. తిరిగి వృద్ధిబాట పట్టాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 426.86 పాయింట్లు లేదా 0.51 శాతం పుంజుకొని 84,818.13 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన సూచీ.. ఒకానొక దశలో 84,150.19 పాయింట్లకు పడిపోగా, మరొక స్థాయిలో 84,906.93 పాయింట్లకు పెరిగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 140.55 పాయింట్లు లేదా 0.55 శాతం ఎగిసి 25,898.55 వద్ద స్థిరపడింది. ఇంట్రా-డేలోనైతే 25,922.80 స్థాయికి ఎగబాకింది. కాగా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ కీలక వడ్డీరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే మెటల్, ఆటో రంగ షేర్లకు మదుపరుల నుంచి డిమాండ్ కనిపించిందని చెప్తున్నారు.

**రంగాలవారీగా...** మెటల్ షేర్లు అత్యధికంగా 1.14 శాతం లాభపడ్డాయి. ఆ తర్వాత ఆటో రంగ షేర్లు 1.08 శాతం కోలుకున్నాయి. కమోడిటీస్, ఐటీ, టెలికం, హెల్త్‌కేర్, రియల్టీ షేర్లకూ గిరాకీ కనిపించింది. ఎటర్నల్, టాటా స్టీల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటర్స్ ప్యాసింజర్ వెహికిల్స్, ఇన్ఫోసిస్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కంపెనీల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అయితే చమురు-గ్యాస్ రంగ షేర్లు మాత్రం నష్టపోయాయి.

**గ్లోబల్ మార్కెట్లలో...** అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా దేశాల్లో ప్రధానమైన జపాన్, చైనా, దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐరోపాలోని కీలక దేశాల మార్కెట్లు మాత్రం లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. కాగా, భారతీయ స్టాక్ మార్కెట్లలో దేశీయ సంస్థాగత మదుపరుల (డీఐఐ) పెట్టుబడులు కొనసాగుతున్నాయి. అలాగే మరోవైపు ఎఫ్ఐఐ పెట్టుబడులు తరలిపోతున్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన ప్రథమ కర్తవ్యం



**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద శుక్రవారం తన నివాసంలో ప్రజల నుండి వివిధ సమస్యలు, అభ్యర్థనలు స్వీకరించారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సమస్య లను పరిష్కరించాలని ప్రతిపత్రాలు అందజేస్తూ వివరించారు.ప్రతి సమస్యను శ్రద్ధగా విని, సంబం ధిత శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రథమ కర్తవ్యం అని ఇలాంటి ప్రజా వినతుల కార్యక్రమాలు నియమితంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దుండిగల్ ప్రాంతంలో ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

**మాజీ సర్పంచ్ కావాలి గణేష్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్12 (నినాదం):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు తగ్గిపోవడంతో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఉద్యోగాలకు వెళ్లే వారు, కళాశాల విద్యార్థులు సమ యానికి బస్సులు దొరకక ప్రతి దినం సమస్యలతో సతమతమవుతు న్నామని ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ ద్రుష్టికి తీసుకువచ్చారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి గణేష్ వెంటనే స్పందించి జీడిమెట్ల ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ ను కలిశారు. దుండిగల్ ప్రాంతం నుండి ఉదయం ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే బస్సులు పెంచాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.ఉదయం 8:10 నిమిషాలకు సుచిత్ర వయా సికింద్రాబాద్ రూట్లో బస్సులు యథావిధిగా నడపడపాలన్నారు.మధ్యాహ్నం 11:00 గంటల నుండి 3:00 గంటల వరకు అదనపు బస్సులు నడిపించాలని,సాయంత్రం 6:00 గంటలకు ప్రయాణికుల రద్దీని ద ృష్టిలో పెట్టుకుని బస్సులు నడపాలని సూచించారు.దుండిగల్ డబుల్ బెడ్రూం సముదాయంకు ప్రత్యేకంగా బస్సులు పెంచడం,ఎయిర్ఫోర్స్ అకాడమీ బస్సులను వాయా దుండిగల్ రూట్లో నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రయాణికుల సమస్యలను ద ృష్టిలో ఉంచుకుని వీటిని అత్యవసరంగా పరిష్కరించాలని డిపో మేనేజర్తో ఫోన్ ద్వారా కావలి గణేష్ కోరారు.వారితో పాటు దుండిగల్ మాజీ ఎంపిటీసి బండారి మహేష్, దొంతుల వీరస్వామి, చెట్లపల్లి దత్తు యాదవ్, దాతర్పల్లె గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక సదుపాయాల కల్పన ప్రథమ ప్రాధాన్యత

**అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం ఉండకూడదు .. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 12( నినాదం):** ప్రజల మౌలిక సదుపాయాల కల్పన ప్రథమ ప్రాధాన్యతని కార్పొ రేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నా రు.అల్వాల్ సర్కిల్ లోని ఎగ్జి క్యూటివ్ ఎంక్లేవ్ లో 22 లక్షల వ్యయంతో కూడిన త్రాగునీటి వాటర్ పైప్ లైన్ కు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివా సరెడ్డి ప్రతి కాలనీకి మౌలిక వసతు లను కల్పించుట ముఖ్య ఉద్దేశమని దానిలో రాజీ పడటం లేదని ఆమె పేర్కొన్నారు. సాయినగర్ కాలనీ లో33 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ రమేష్ గౌడ్, సతీష్, స్థానికులు అనిల్ యాదిరెడ్డి, మహేందర్, ఓంకార్, శివ, భాస్కర్ రెడ్డి, దామోదర్, రజిని, నవనీత, వీణ, ప్రేమ్ కుమార్, సుబ్బారావు,, శరన్ గిరి, సాజిత్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** గ్రామాల అభివ ృద్ధి యువతతోనే సాధ్యమని కొండపాక సర్పంచ్ అభ్యర్థి బొద్దుల సుష్మ తిరుపతి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా సుష్మా తిరుపతి మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా వదిలిపెట్టిన రోడ్డును పూర్తి చేయిస్తానని గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణ, సీసీ రోడ్లు, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించి హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం : బూర్గోజు జగన్



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని, గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడమే తన కర్తవ్యమని తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ అభ్యర్థి బూర్గోజు జగన్ తెలిపారు. సిద్ది పేట జిల్లా తిమ్మారెడ్డిపల్లి లో శుక్రవారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ప్రజల మధ్యలో ఉంటూ అనుక్షణం వారి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను తీరుస్తానని గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలిపారు.

# మాజీ మేయర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం డిసెంబర్ 12 (నినాదం):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ తండ్రి పరమ పదించిన నేపథ్యంలో, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి మాజీ మేయర్‌ను పరామర్శించి ఓదార్చారు.దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు బలాన్నిచ్చి సానుభూతి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, గోపి యాదవ్, మహిళా అధ్యక్షురాలు సునీత, బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల విభజన ప్రక్రియ, అభ్యంతరాలపై ఎమ్మెల్యే సమీక్ష

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద శుక్రవారం పెట్బషీరాబాద్ క్యాంప్ కార్యాల యంలో జిహెచ్ఎంసి పరిధిలోని 8 వార్డులు, 3మున్సిపాలిటీల విభజన సమస్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జి హెచ్ ఎం సి పరిధిలోని 8 డివిజన్లు, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల డివిజన్ల విభజన ప్రక్రియను సమీక్షిం చారు. ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చినా, జి హెచ్ ఎం సి అవసరమైన వివరాలు ప్రజలకు అందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అయోమయం ఏర్పడిందని ఆయన తెలిపారు. డివిజన్ల విభజన ప్రక్రియ సక్రమంగా, విధివిధానాలకు అనుగు ణంగా జరగలేదు. పునర్విభజనకు అవసరమైన తాజా డివిజన్ మ్యాప్‌లు ఇప్పటికీ జి హెచ్ ఎం సి అందించలేదు,ప్రతి డివిజన్ పరిధిని గుర్తించేందుకు అవసరమైన ఇంటి నంబర్ల వివరాలు ప్రకటించలేదని పేర్కొన్నారు.జనాభా లెక్కల ప్రకారం ఎన్యూ మరేషన్ బ్లాక్‌ల వివరాలు వెల్లడించలేదని,పోలింగ్ బూత్‌ల జాబితా



కూడా ప్రకటించలేదన్నారు.కాలనీ పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల ప్రజలు తమ డివిజన్ సరిహద్దులను గుర్తించలేకపోతున్నారు.ఈ ముఖ్యమైన వివరాల లేమితో జి హెచ్ ఎం సి నిర్ణయించిన గడువు లోగా ప్రజలు ఎలా అభ్యంతరాలు సమర్పించగలరో ఎమ్మెల్యే అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జి హెచ్ ఎం సి వెంటనే డివిజన్ మ్యాప్‌లు,



కాలనీ జాబితాలు,ఇంటి నంబర్ వివరాలు, పోలింగ్ బూత్ సమాచారం, ఎన్యూమరేషన్ బ్లాక్ డేటా అన్నిటిని పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సంబంధిత జి హెచ్ ఎం సి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

# అఖిలేష్ యాదవ్‌కు సన్మానం చేసిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, డిసెంబర్ 12 (నినాదం) :** యూపీ మాజీ ముఖ్యమంత్రి సమాజ్ వాజ్ పార్టీ అధ్యక్షుడు యాదవుల అభిమాన నాయకుడు అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటన లో భాగంగా హైదరాబాద్ బేగంపేట్ విమానా శ్రయంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాలతో బొకేలతో సన్మానం చేసిన అఖిలభారత యాదవ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్.

## యాదవ సంఘం కమ్యూనిటీ హాలును ప్రారంబించిన బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 12 ( నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో మల్లాపూర్ యాదవ సంఘం నూతన కమ్యూనిటీ హాలును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు అల్లాడి క ృష? యాదవ్, గడ్డం క ృష? యాదవ్, అల్లాడి నర్సింహా యాద వ్, గుండు ఐలయ్య యాదవ్, వీరస్వామి యాదవ్, ఐల య్య యాదవ్, సంతోష్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రాజ్ కుమార్ యాదవ్, మహేష్ యాదవ్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చన

**ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**



**జవహర్‌నగర్, డిసెంబర్ 12 (నినాదం):** జిహెచ్ఎంసి జవహర్ నగర్ అయ్యప్ప స్వామి దేవాల యంలో లక్ష పుష్పార్చన కార్యక్ర మం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బాలాజీ నగర్ లోని 18సార్లు అయ్యప్ప మాల ధరించిన స్వాముల కు ప్రత్యేక పూజలు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ భక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## అధికారపార్టీకి అనుకూలంగా డివిజన్ల విభజన జరిగింది

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** డివిజన్లో పునర్వి భజన అశాస్త్రీయంగా, అధికారపార్టీకి అనుకూలంగా జరిగిందని, బీజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజలనుండి అభ్యంతరాలు, సలహాలు స్వీకరించి జిహెచ్ఎంసి అధికారులకు అందజేయాలని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సూచించారు. శుక్రవారం కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇంచార్జ్ ఆలే భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ సమక్షంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కంటే నూతనంగా పెరిగిన డివిజన్ల సరిహద్దులు, ఒడిదుడుకులను గుర్తించి జిహెచ్ ఎంసి కార్యాలయానికి నియోజకవర్గం తరపున ఫిర్యాదులు అందజేయాలని కోరారు. ప్రజలు సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశమని, పోటీ చేయాల నుకునే వారు రేపటి నుండే ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాలని, పోటీ నిలిచే ప్రతి ఒక్కరికీ మా నుండి, పార్టీ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. పెరిగిన డివిజన్లో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో నిలవాలని సూచిస్తూ చాలామంది నాయకులకు పోటీ చేసే అవకాశం, ప్రజా సేవ చేసే సమయం ఆసన్నమైందన్నారు. నేటి నుంచే పోటీలో నిలిచేవారు జిహెచ్ఎంసి ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని ముఖ్య అతిథులు నాయకులు , కార్యకర్తలకు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో కొత్త ఓటర్లపై దృష్టి, బోగస్ ఓట్లను తొలగించడం, పార్టీ పరమైన కమిటీలను వేగవంతం చేసి శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, యువ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ, ఎస్టీ మోర్చా, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానాజిగూడ డివిజన్‌ను సుభాష్ నగర్ డివిజన్‌గా మార్చాలని జిహెచ్ఎంసీలో కాలనీవాసుల వినతి



**అల్వాల్, డిసెంబర్ 12( నినాదం):** అల్వాల్ సర్కిల్ లో వార్డుల డీలిమిటేషన్ లో ఏర్పడ్డ నూతన కానాజిగూడ డివిజన్ ను సుభాష్ నగర్ డివిజన్ గా మార్చాలని స్థానికులు అల్వాల్ జిహెచ్ఎంసీ లో వినతి పత్రం అందచేసారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో 150 డివిజన్ లను 300 డివిజన్ లు గా చేశారని అందులో భాగంగా అల్వాల్ 135 డివిజన్ ను 3 డివిజన్ లుగా వెంకటాపురం, భూదేవి నగర్, కానాజిగూడ డివిజన్ లుగా మార్చారని తెలిపారు .ఇపుడు కానాజీ గూడ డివిజన్ ను సుభాష్ నగర్ గా మార్చాలని అల్వాల్ సర్కిల్ సర్కిల్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా పార్టీకు అతీతంగా స్థానికుల అందరి సంతకాలు సేకరించి జీహెచ్ఎంసీ లో వినతిపత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క ృష? గౌడ్, బి ఎన్ రమేష్, శివకుమార్, శ్యాంసుందర్, దేవేందర్, కేబుల్ శేఖర్, ఎంకే నరేష్, నరేందర్ రెడ్డి, యాదగిరి, సంజీవరావు, వీనస్ మేరీ, పద్మ, పాల్గొన్నారు

# జవహర్ నగర్‌ను మూడు డివిజన్లుగా ప్రకటించాలి

**మాజీ తొలి మేయర్ మేకల కావ్య**

**జవహర్ నగర్, డిసెంబర్ 12 (నినాదం):** జవహర్ నగరును మూడు డివిజన్లుగా ప్రకటించాలని జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ ను రెండు డివిజన్లుగా విభజించకుండా మూడు డివిజన్లుగా ప్రకటించాలని కోరుతూ మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ పురపాలక సంఘం కార్యాల యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా కావ్య మాట్లాడుతూ జవహర్ నగర్ అతిపెద్ద కార్పొరేషన్ గా అవత రించిందని 90 వేల ఓటర్లు ఉన్నారని రెండు లక్షల జనాభా ఉందని మూడు డివిజన్లుగా విభజిస్తే పాలనాపరంగా సులభతరం అవుతుందని అన్నారు. అనంతరం చంద్రపురి కాలనీ డివిజన్ ను యధా విధిగా కొనసాగించాలని కాలనీవాసులు అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, బిఆర్ఎస్



అధ్యక్షుడు కొండల ముదిరాజ్, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్, బండ కింది ప్రసాద్ గౌడ్, నవీన్ గౌడ్, ఎల్ల స్వామి, కాసిం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సమగ్ర సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టండి

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం**

**మేడ్చల్ మల్కాజిగిరి, కలెక్టరేట్ డిసెంబర్ 12 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ప్రధాన ఎన్నికల అధికారిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలోడిప్యూటి సిఈఓ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవులుతో కలిసి ప్రధాన ఎన్నికల అధికారి పాల్గొ న్నారు. ఈ సందరరేగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మ్యాపింగ్ ప్రక్రియ 15 శాతం మాత్రమే అయిందని, చాలా వెనుకబడి ఉందని రెండువారాలలో 30 శాతం పూర్తి చేసి మెరుగుపరచాలన్నారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసు కొని బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయడంతోపాటు ఫోటోలు తీసుకోవాలన్నారు. ప్రతి



పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అదేవిధంగా ఈ ప్రక్రియను పకడ్బందిగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వెబ్సైట్లో సెర్చ్ ఆప్షన్ ద్వారా హౌస్ నంబర్, పేరు నంబర్ ద్వారా సెర్చ్ చేసే ఆప్షన్తో మ్యాపింగ్ కొంత సులువు అయిందన్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక నియోజకవర్గం నుండి ఈఆర్ఓలతో మ్యాపింగ్ ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందని, ఇందులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవిధమైన సహాయ సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

# రావిరాలలో మారు మోగిన అయ్యప్ప నామ స్మరణ

**మహేశ్వరం డిసెంబర్ 12( నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల లో శ్రీరామ లక్ష్మణ్ ఫంక్షన్ హాల్లో శ్రీ అంబోజీ శ్రీకాంత్ యాదవ్ కత్తి స్వామి గారు శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి కరకమలముల చేత కన్నుల పండగ జరిగింది గాయకులు వీర మల్లేష్ రావిరాల గురుస్వాములు మరియు రావిరాల సన్నిధానం స్వాములు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వామిలు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాది మాజీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి తుక్కు గూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తుక్కు గూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి వై శివకు మార్ గౌడ్ రావిరాలలోని పెద్దలు యువకులు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పూజ కార్యక్రమం అనంతరము భక్తులకు



తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 12 (నినాదం) :** మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా అధనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి టిడ బ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్షులు కట్టెల మల్లేశం, కార్యదర్శి గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వా లని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనా రోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా, టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రఫీ ఉద్దీన్ ఖాద్రి, ఎస్ ఆర్ కె న్యూస్ ఛానల్ చైర్మన్, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదం

శనివారం, తెలంగాణ
13 డిసెంబర్ 2025
ninadam.in

# పోలింగ్ సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాల్లో పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య తో కలిసి శుక్రవారం వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోస్టల్ బాలట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అదేవిధంగా వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణల్లో శనివారం రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత మండలాల్లో పోలింగ్ సిబ్బంది సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట కల్లా ఇబ్బందికి సామాగ్రి పంపిణీ ప్రక్రియతో పాటు, లంచ్ పూర్తి చేసి రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలి**

వనపర్తి, కొత్తకోట ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సాయంత్రం ఐదున్నర గంటలకల్లా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ముగించి సీల్ వేసేయాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ డిసెంబర్12 నినాదం):** మిర్యాలగూడ మండలం చిల్లాపురం మచ్చ సైదులు మరియు దామరచర్ల మండలం వాచ్య తండాబిలావూరి బిచ్చలి మెగ్య నాయక్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో భాస్కర్ రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మిర్యాలగూడ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని రెఫరండంగా భావించి ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. కార్యక్రమంలో లావూరి మెగ్య నాయక్, లావూరి శ్రీను నాయక్, జానపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాలోతు రవి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ వార్డు సభ్యులు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని 1,2వార్డులకు ఎన్నికైన ఇండిపెండెంట్ సభ్యులు బెస్త చేరక మహేందర్ ఆయన సతీమణి గంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ద్వారా నిరంజన్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు రాళ్ళకృష్ణయ్య, సామ్యా నాయక్ పాల్గొన్నారు.

## విశ్వమానవ ఆరోగ్య రక్షణ, చట్టాలపై అవగాహన



**మిర్యాలగూడ డిసెంబర్ 12 (నినాదం):** జిల్లా ఆస్పత్రి నందు "విశ్వ మానవ ఆరోగ్య రక్షణ మరియు చట్టాలపై అవగాహన" దినోత్సవం సందర్భంగా భీమార్జున్ రెడ్డి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ఎంత అవసరమో "లీగల్ లిట్రసి" అనగా చట్టాలపై అవగాహన కూడా అంతే అవసరమని ఇది ఉంటేనే మనిషి ఆత్మగౌరారంతోటి సమాజంలో తలెత్తుకొని అందరితో సమానంగా తమ హక్కులను కాపాడుకుంటూ, ఎవరివల్ల అన్యాయానికి గురికాకుండా బ్రతకగలుగుతారు. దీనికోసమే డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుందని మా సేవల్ని వినియోగించుకోగలరని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ నాగేష్ ఇంచార్జి సూపరెంటెంట్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఒక హక్కు గా మన భారత రాజ్యాంగం పీఠికలో ఉందని,దీనికి అనుగుణంగానే పల్లె దావకానలు, బస్తీ దవఖానాలు,సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సి.ఎచ్.సి. లు, ఏరియా హాస్పిటల్స్ జిల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేసి డాక్టర్స్ ద్వారా నర్సుల ద్వారా ఏఎన్ఎం ల ద్వారా ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలందరికి ఆరోగ్యాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,గర్భవిచ్ఛిత్తి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం,సి.ఓ.టి.పి.చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### స్థానిక సంస్థల ఎన్నికలలో

### అత్యధిక స్థానాలను గెలవబోతున్నాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆయా గ్రామస్తులు భారీ మెజార్టీలతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో ముస్కు శ్రీలత మధుసూదన్ రెడ్డి కి మద్దతుగా గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు. చనుపల్లి గ్రామం అనేకసార్లు కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం అయ్యిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీలత రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల వ్యాప్తంగా 20 గ్రామాలలో ఇప్పటికే నాలుగు గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయని మిగిలిన 16 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పూర్తిస్థాయిలో స్థానాలు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏదో మాటల ప్రకారం చెప్పడం లేదని గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని చెబుతున్నా మన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 19 గ్రామపంచాయతీలను గ్రామపంచాయతీలను కైవసం చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతున్నాయని ఆ పథకాలు అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. మండల అభివృద్ధికి ఎక్కడ రాజీ పడలేదని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వద్ద మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నుండి కావలసిన నిధులు తెప్పించుకున్నామని వచ్చిన నిధులు కూడా ఎక్కడ దుర్వినియోగం కాకుండా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడు పార్టీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గ్రామాలలోని కార్యకర్తలు నాయకులు పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు...ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో చనుపల్లిలో ఎన్నికల సందడి మరింత పెరిగింది.

# ఎంజెఫోర్ కెనాల్ కోసం కలెక్టరేట్ ముట్టడిస్తా..

### సవాయిగూడెం సర్పంచ్ అభ్యర్థి శ్రీలతను గెలిపించండి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** ఎం జె ఫోర్ కెనాల్ కోసం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తానని, హరిజనవాడ మీదుగా జములమ్మ తాండ రోడ్డు పూర్తి చేస్తానని, నియంత పాలనకు ముగింపు పలకాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. రెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మండలం సవాయి గూడెం, పెద్దగూడెం తాండా, పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సవాయి గూడెం గ్రామంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని, రామాలయ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. రెండేళ్లుగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, నాయకుల పెత్తనం కోసం గ్రామంలో కలహాలు సృష్టించి పబ్బం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. శ్రీలతను గెలిపిస్తే గ్రామ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం ఎరువుల కోసం రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చిందని, సకాలంలో పంటలు చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయిరని అన్నారు. గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసిందని, గ్రామాలు అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ఓట్లు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, తులం బంగారం, కెసిఆర్ కిట్టు, కంటివెలుగు, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఏమైనాయని నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, వేణు రెడ్డి, విజయ్ కుమార్, ధర్మా నాయక్, గంధం పరంజ్యోతి, శివన్న, చిట్యాల రాము, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, డాక్టర్ డ్యానియల్, జోహెబ్ హుస్సేన్, మంద రాము, తదితరులు పాల్గొన్నారు.

# నా ఓటు నా హక్కు, మహిళల చైతన్య యాత్ర

### డబ్బు-మద్యం ప్రలోభాలకు లొంగొద్దని పిలుపు



**నల్లబెల్లి, డిసెంబర్ 12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో, ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు మదర్ థెరిసా మహిళా సమైక్య మండలి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం వంటి అక్రమ ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీతో ఓటు వేయాలని ప్రజలకు సందేశం చేరవేయడం ఈ ర్యాలీ ముఖ్యోద్దేశం. మహిళా సంఘాల ఎమ్మెస్ అధ్యక్షురాలు జంగిలి మమత ఈ ర్యాలిని నేతృత్వం వహించారు. స్వచ్ఛ ఓటుతోనే మంచి నాయకత్వం ఏర్పడుతుంది. మన ఓటు అమ్ముకునే వస్తువు కాదు, అని ఆమె మహిళలకు, యువతకు సందేశమిచ్చారు. మహిళల బిల్డింగ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్ స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న మహిళలు స్వచ్ఛ ఎన్నికలు-స్వచ్ఛ సమాజం, నా ఓటు-నా బాధ్యత, డబ్బు తీసుకోను, మద్యం వద్దు వంటి నినాదాలు ఘోషిస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ,ఎన్నికల్లో ప్రలోభాలివ్వడం, స్వీకరించడం రెండూ నేరాలు. ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. స్వచ్ఛ ఎన్నికలు జరిగితేనే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందిఅని అన్నారు. మండల ఎంపీడీవో, శుభ నివాస్, ఏపిఎం సుధాకర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థలు గ్రామాభివృద్ధికి చోదకశక్తి. మంచిప్రతినిధులను ఎన్నుకోవాలంటే ప్రజలు తమ ఓటును శుద్ధంగా వినియోగించాలిఅని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొని ఎన్నికలలో అవినీతి నిర్మూలనపైయు స్పష్టమైన అవగాహన కల్పించారు. ర్యాలీ మొత్తం మహిళల ఉత్సాహంతో కళకళలాడింది. స్థానికులు కూడా వీరికి మద్దతు తెలిపారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరేష్ గౌడ్‌ను గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్



**కోదాడ/అనంతగిరి( నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ శుక్రవారం పర్యటించారు. గ్రామం అభివృద్ధి కోసం యువకుడు విద్యావంతుడు మట్టపల్లి నరేష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గ్రామస్తులు గెలిపించాలని కోరారు. ఎన్నారై బెల్లంకొండ రవి సహకారంతో నరేష్‌గౌడ్‌ను గెలిపించుకుంటే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గం కోదాడ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ఇప్పటికే గ్రామస్తులకు అందుతున్నాయని భవిష్యత్తులో ఇంకా పూర్తిస్థాయిలో మరిన్ని పథకాలను అందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు గమనించి నరేష్ గౌడును గెలిపించుకోవాలన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్‌పై విమర్శలు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, డిసెంబర్ 12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో రెండో దశ సర్పంచ్ ఎన్నికల ముగింపు ప్రచార సభలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల కేంద్రాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాను. చేపట్టిన అభివృద్ధి పనుల్లో 90 శాతం పూర్తయ్యాయి. ఇంకా అవసరమైన పనుల కోసం 5 కోట్లు మంజూరు చేసి నిల్వ ఉంచాను అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అసమర్థత వలన నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన సెంట్రల్ లైటింగ్ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి. నిధులు ఉన్నప్పటికీ వాటినివాడకుండా చివరకు రద్దు చేశారు,అని విమర్శించారు. నల్లబెల్లి గ్రామ అభివృద్ధికి రూపాయి కూడా ఖర్చు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలి? నీ సొంత గ్రామం ఆమీనాబాద్‌ను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి, నల్లబెల్లిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోంది. అధికారం, పోలీసులను అడ్డుపెట్టుకొని గ్రామాల్లో లాభం పొందాలని చూస్తోంది. రైతులకు యూరియా బస్తాలు కూడా అందించలేని ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు. ఐదు కోట్ల ప్రభుత్వ నిధులతో ముఖ్యమంత్రిని నర్సంపేటకు పిలిచి వార్డు, సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేశారు. కానీ గ్రామాల అభివృద్ధి, రద్దు చేసిన నిధులపై ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, మండల పార్టీ అధ్యక్షుడు, పాక్స్ ఛైర్మన్, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, గ్రామ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్



**కోదాడ/అనంతగిరి (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలంలోని బిజెపి పార్టీ తరఫున ఎన్నికలలో నిలబడిన అభ్యర్థుల కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీతోనే గ్రామాలకు అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలకు నేరుగా అందజేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు.

## చనుపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారహోరు

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి భూపాల్ రెడ్డికి మద్దతుగా భారీగా ర్యాలీ



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తించింది. గ్రామంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు భారీగా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళుతూ ఓట్లను అడిగారు. గ్రామ అభివృద్ధి కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్లా భూపాల్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు..బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో చేసిన పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందాయని, ఆ పథకాలు తప్పనిసరిగా నా గెలుపుకు ద్రోహదపడతాయన్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేశామని మేనిఫెస్టోలో ప్రకారం గెలిచిన క్షణం నుండే పథకాలు అమలు అవుతాయన్నారు. ఆస్తుల కోసం అక్రమ సంపాదన కోసం రాజకీయాలకు రాలేదని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకే ముందుకు వచ్చానన్నారు... అవినీతి లేని పాలన అందించడమే నా ముఖ్య ఉద్దేశమన్నారు.

## రాయన్ పేట సర్పంచ్‌గా ఎరుకలి భాగ్యలక్ష్మిని గెలిపించండి

### బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్

### డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** రాయన్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకలి భాగ్యలక్ష్మి ఎల్లయ్య కత్తెర గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కొత్తకోట మండలం రాయన్ పేట గ్రామంలో భాగ్యలక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాయన్ పేట గ్రామాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే దత్తత తీసుకుని గతంలో ఎన్నడూ లేనంతగా అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఎరుకలి భాగ్యలక్ష్మికి ఓటేసి గెలిపిస్తే ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయడంతో పాటు ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులు తెచ్చి గ్రామాభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భాస్కర్, బాలయ్య, మాజీ ఎంపీటీసీలు రాధ సురేందర్ రెడ్డి, గొల్ల దేవమ్మ, మాజీ ఉప సర్పంచులు భాస్కర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, పాండురంగయ్య, నాగన్న, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# అధికారం అహంకారంపై సామాన్యుడి గెలుపు

### • అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** అధికారం, అహంకారంపై పోలికేపాడు గ్రామంలో సామాన్య యువకుడు నక్క బంగారయ్య గెలుపొందాడని, అది ప్రజల విజయమని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోల్కేపాడు గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థి నక్క బంగారయ్య విజయం సాధించాడు. శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోలికేపాడు గ్రామంలో సర్పంచ్ నక్క బంగారయ్య, వార్డు సభ్యులు సింగారపు మన్నెం యాదవ్, ఎండి.మన్సూర్, సింగారపు శివమ్మ, వడ్డేమాన్ స్వామి లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంతో విర్రవీగుతున్న వ్యక్తికి గ్రామ ప్రజలు గుణపాఠం చెప్పారని, బంగారయ్య లాంటి మంచి వ్యక్తులను రెండవదశ, మూడవదశ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరికి భయపడకుండా నిజాయితీగల వ్యక్తులను గెలిపించాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధిలో మా తరఫున భాగస్వాములం అవుతామని చెప్పారు. బంగారయ్యకు ఉన్న మంచితనం, నమ్మకంతో గ్రామ ప్రజలు గెలిపించారని, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ నాయకులు మైబుస్, వెంకటేశ్వర్లు, రామస్వామి, తిరుమల శంకర్, ఎండి. నిరంజన్, ఎన్.బల్ రాం, పేట రాములు, గువ్వల రాములు, మాజీ ఎంపీటీసీ గుంటి శేఖర్, వడ్డేమాన్ వెంకటస్వామి, గువ్వల చెన్నయ్య, యాది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహబూబాబాద్ సబ్ జైలులో సీపీఆర్‌పై శిక్షణ శిబిరం



**మహబూబాబాద్, డిసెంబర్ 12(నినాదం):** శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్య కళాశాల వైద్యుల సహకారంతో శుక్రవారం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా మహబూబాబాద్ సబ్ జైలు లో సీపీఆర్ సాంకేతికతలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. మహబూబాబాద్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా.వెంకట్ ఆధ్వర్యంలో గుండె వైఫల్య సమయంలో ప్రాణాలు కాపాడే అతి ముఖ్యమైన సీపీఆర్ విధానాన్ని విచారణ ముద్దాయి లకు వివరించారు. పెద్ద వారిలో ఛాతీ కుదింపు మరియు కృత్రిమ శ్వాస నిష్పత్తి 30:2, మరియు ఛాతీ కుదింపు లోతు 5 సెం. మీ చేయాలనీ డా. సూర్య కుమారి వివరించారు. ఒక సంవత్సరంలో లోపు పిల్లల్లో సీపీఆర్ చేసే విధానాన్ని డా.శిరీష్, డా.వంశిలు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా, సరళంగా వివరించారు. అనంతరం పలువురు విచారణ ముద్దాయిలతో కూడా సీపీఆర్ విధానాన్ని చేయించారు. న్యాయ సేవా సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ ఖైదీలకు ఆరోగ్య సంబంధిత మౌలిక హక్కులు, నాణ్యమైన చికిత్స పొందే హక్కు ఉన్నాయన్నారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రమేష్, డిప్యూటీ జైలర్ బిక్షపతి, జైల్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్ వీరాస్వామి పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహించద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆస్పత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసూపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీలో కాంపో జిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా పెద్ద అక్షరాల(క్యాపిటల్ లెటర్స్ తో రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, డీఎంహెచ్ఓ డా"మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులే కూరగాయల అమ్మకం దారులు

## కృష్ణవేణి స్కూల్‌లో రంగుల మార్కెట్ సందడి



**గోదావరిఖని, డిసెంబర్12 (నినాదం):** గోదావరి ఖనిలోని కృష్ణవేణి విద్యాసంస్థల్లో కూరగాయల మార్కెట్ అవగాహన సదస్సు శుక్రవారం నిర్వ హించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి మార్కెట్‌ను ప్రారంభించారు.ప్రీ-ప్రైమరీ చిన్నా రుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ చిన్నారులను, విద్యార్థులను, పోషకులను అలరించింది. చిన్నారులు కూరగాయల విక్రేతల వేషధారణలో తాజా కూరగాయలు.. సరసమైన ధరలు..అంటూ అమ్మకాలతో మార్కెట్ వాతావర ణాన్ని ఆస్వాదించారు. కూరగాయల పేర్లు, వాటి ఉపయోగాలు, కొలతలు వంటి వివరాలను పిల్లలకు నేర్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.ఈ సందర్భం గా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ...చిన్నారుల్లో ధైర్యం, కమ్యూనికేషన్, సామా జిక అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయనీ,కృష్ణవేణి విద్యాసంస్థలు ఎల్లప్పుడూ



క్రియేటివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి పోషకులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ అభినందించారు



# నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు ఎంపికైన కౌకూర్ వాసులు



**అల్వాల్, డిసెంబర్ 12 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధి కౌకూరుకు చెందిన ఆకుల రామ్ చరణ్ తేజ్, శౌర్య ప్రతాప్ సింగ్ లు బులెక్స్ సన్ రైస్ 37వ సబ్ జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 255కు అండర్ 13 ఇయర్స్ బాలురు డబుల్స్ కు ఎంపి కయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సాగర్ లో ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాల్గొనను న్నారు. ఈ సందర్భంగా గరుడ కోచింగ్ నరేందర్ రాజు గరుడ మేనేజ్మెంట్ వారికి అభినందనలు తెలిపారు. బీహార్ నేషనల్ తెలంగాణ జట్టుకు నరేందర్ రాజ్ కోచ్ గా ఉంటారని వెల్లడించారు.

# 22 గ్రామాలు ఏకగ్రీవం..

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే స్థానాలు కైవసం**

**కోదాడ/(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 120 గ్రామాలకు గాను 21 గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి... ఏకగ్రీవాలలో కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థులే గ్రామాలను కైవసం చేసుకున్నారు... నియోజకవర్గ వ్యాప్తంగా మోతే మండలంలో 20 గ్రామాలు ఉండగా అత్యధికంగా 7 గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. నడిగూడెం మండలంలో 16 గ్రామాలకు 3, అనంతగిరి మండలంలో 20 గ్రామాలకు 3, చిలుకూరు మండలంలో 17 గ్రామాలకు 5, కోదాడ రూరల్ మండలంలో 16 గ్రామాలకు 2, మునగాల మండలంలో 22 గ్రామాలకు 1 ఏకగ్రీవం అయ్యాయి.మిగిలిన 99 గ్రామాలలో ఈనెల 14న ఎన్నికలు జరుగునున్నాయి. ఈసారి జరుగుతున్న ఎన్నికలలో విచిత్ర పొత్తులు గ్రామాలలో దర్శనమిచ్చాయి. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన శత్రువులుగా ఉన్నప్పటికీ కొన్ని గ్రామాలలో రాజకీయ సమీకరణాల నేపథ్యంలో రెండు ప్రధాన పార్టీలు కలిసి బరిలో దిగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు పోలింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు.



# రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ పంచాయతీ ఫలితాలు

**గ్రామ అభివృద్ధిలో సర్పంచిగా కీలక బాధ్యత**

**కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీని గెలిపించారు**

**మీరిచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత నాది**

**సర్పంచ్ సన్మాన సభలో మంత్రి తుమ్మల**





**ఖమ్మం, డిసెంబర్ 12(నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం నగర పరిధిలోని తన క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ సర్పంచుల సమావేశం నిర్వహించబడినది.ఈ సమావేశం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువా కప్పి అభినందన పత్రం అందజేసిన మరియు ఆ గ్రామాలకు నియమించబడిన ఇన్చార్జిని కూడా శాలువా కప్పి సత్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయితీ ఎన్నికల ఫలితాలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీని గెలిపించారు హామీలు అమలు చేసే బాధ్యత నాది గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే క్రియాశీల పాత్ర రాజకీయాల్లో ఓపిక సహనం ఉండాలి ఓటు వేయమని అడగలేదు ప్రజా పాలన చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలందరూ మెచ్చేలా సర్పంచ్ లు పనిచేయాలి సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో నిలిచిన పార్టీ ఇన్ ఛార్జ్ లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# దురధర్ సినిమా అద్భుతంగా ఉంది

**సినిమా చూసి ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్**






బాలీవుడ్‌లో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న 'ధురంధర్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు అగ్ర కథానాయకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . తాజాగా ఈ సినిమాను వీక్షించిన బన్నీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతిక అంశాలు, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన అద్భుతమైన చిత్రం ఇది. నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు. అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ తమ పాత్రల్లో జీవించారు అని చెప్పవచ్చు. అలాగే హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాను నిర్మించిన సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది, జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్‌కు నా అభినందనలు. అలాగే అన్నిటికంటే ముఖ్యంగా? ఈ చిత్రానికి కెప్టెన్, అద్భుతమైన ఫిల్మ్ మేకర్ ఆదిత్య ధర్. మీరు పూర్తి పట్టుదలతో ఒక గొప్ప దర్శకుడిగా ఈ సినిమాను విజయవంతంగా రూపొందించారు. నాకు సినిమా చాలా నచ్చింది! అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి అని అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.

# 3 రోజెస్.. వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ






**తెలుగు ఓటీటీ ఎలాట్‌ఫామ్ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.**

## బికినీలో చెమటలు పట్టిస్తున్న

# పాన్ ఇండియా బ్యూటీ..

**రేట్ ఎంత అంటూ నెటిజన్ల బోల్డ్ కామెంట్స్**



రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్-4 ద్వారా ఫుల్ పాపులారిటీ తెచ్చుకున్న వారిలో దివి వద్త్య ఒకరు. ఆ తర్వాత పలు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించిన దివి తన గ్లామర్‌తో ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుంది. అలా ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు 'మహర్షి' మూవీలో కీలక పాత్రలో కనిపించింది. అంతేకాకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2'లో విలేకరిగా నటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే బుల్లితెరపై కూడా పలు షోస్, ప్రోగ్రామ్స్‌తో ఫుల్ బిజీ అయిపోయింది. అలాగే లంబసింగితో హీరోయిన్‌గా కూడా మారిపోయింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరోయిన్‌గా చాన్సులు అందుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉంది. అయితే ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. తన హాట్ ఫొటోలను షేర్ చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టేలా చేస్తోంది. తాజాగా, దివి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బికినీ ఫొటోలను షేర్ చేసి సోషల్ మీడియాలో అగ్గి రాజేసింది. బీచ్ ఒడ్డున తడి అందాలతో ఫొటోలకు ఫోజులిస్తూ రెచ్చిపోయింది. బ్యాక్, థైయ్స్, నడుము, ఎద అందాలు చూపిస్తూ హీట్ పుట్టేలా చేస్తోంది. ఇక ఈ ఫొటోలు షేర్ చేసి కొద్ది క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెట్టింట ట్రెండింగ్‌లోకి వచ్చేశాయి. వాటిని చూసిన నెటిజన్లు కొందరు చాలా బాగున్నావ్ అని పొగుడుతుంటే.. మరికొందరు మాత్రం ఫాలోవర్స్ కోసమే ఇంతకి తెగించావా దివి. ఒక రాత్రికి నీ రేటు ఎంత కంట్రోల్ చేసుకోలేకపోతున్నా? అని బోల్డ్ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి దివి ఫొటోలు సోషల్ మీడియాలో మంటలు రేపుతున్నాయి. కాగా..ఈ అమ్మడు త్వరలో పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'కర్మస్థలం' టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రానికి రాకీ షెర్మాన్ దర్శకత్వం వహిస్తున్నారు. సామాద్ని ఫిల్మ్స్, రాయ్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై హర్ష వర్ధన్ నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్ కూడా విడుదలై అంచనాలు పెంచేసింది. ఈ పాన్ ఇండియా మూవీ నుంచి దివి ఫస్ట్ లుక్ వచ్చింది. అందేలో చుట్టూ అగ్ని జ్వాలలు, బ్యాక్ గ్రౌండ్‌లో యుద్ధం చేస్తున్న సైనికులు వంటి వాటితో ఉత్కంఠను రేపుతోంది.

# వారణాసి తరవాత మహేశ్‌తో వంగా డైరెక్షన్




సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎ÷-లాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.

# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రయిక్స్

**అఖండ-2లో బాలయ్య శివతాండవం**




బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్ల తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రువులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. కొట్టాలని పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787